విజయగాథ కరీంనగర్

రెండవపక్షం సెప్టెంబర్, 2011

# కరీంనగర్ జిల్లాలో ఆదర్శంగా పని చేస్తోన్న కిసాన్ నగర్‌బాలహిత అంగన్ వాడీ కేంద్రం



మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఐ.సి.డి.ఎస్. (సమగ్ర శిశు అభివృద్ధి పథకం) ప్రాజెక్టులు ఏర్పాటైయినాయి. వీటి పరిధిలో అంగన్ వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి గర్భిణీలు, శిశువులకు పౌష్టికాహారం, అందిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలను సంస్కరించి వాటి పనితీరును మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ బాలహిత మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలకు రూపకల్పన చేశారు. జిల్లాలోని 52 కేంద్రాలను ఇందుకొరకు గుర్తించారు. అందులో భాగంగా కరీంనగర్ పట్టణంలోని కిసాన్ నగర్‌లో కల అంగన్ వాడీ కేంద్రాన్ని బాలహిత క్రింద ఎంపిక చేసి అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించారు. ఫలితంగా కేంద్రం చక్కగా పనిచేస్తూ మెరుగైన రీతిలో సేవలందిస్తూ ఆదర్శంగా పనిచేస్తోంది. బాలహిత మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో సమయ పాలన సరిగా పాటించబడు చున్నది. ప్రతి రోజు ఉదయం 9 గంటలకే కేంద్రాలను తెరువడం జరుగుతుంది. తల్లులకు బాలహిత కేంద్రాలపై అవగాహన కల్పించడం జరిగింది. తద్వారా తల్లులు కూడ ప్రతి రోజు కేంద్రాలకు తమ పిల్లలను పంపిస్తున్నారు. కిసాన్ నగర్ బాలహిత కేంద్రంలో 20 మంది పిల్లలు నమోదు అయినారు. వారిలో 16

మంది 3-6 సం.ల లోపు పిల్లలు హాజరు అవుచు చక్కగా ఆట పాటలతో చదువునభ్యసిస్తున్నారు. కేంద్రంకు దగ్గరలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కూడా నిర్వహించబడుచున్నది. బాలహిత కేంద్రాలలో పిల్లలు నేర్చుకున్న పాటలను, ఆటలను ఇంటి వద్ద తల్లులకు చెప్పడం జరుగుతుంది. అది చూచిన చాల మంది తల్లులు చుట్టు ప్రక్కల వారికి చెప్పడం వల్ల చట్టు ప్రక్కల వారు కూడ వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించడం మాన్పించి బాలహిత మోడల్ కేంద్రాలకు పంపించడం జరుగుతుంది. ఇది శుభపరిణామానికి నాంది. బాలహిత కేంద్రాలను రెండు పూటల నిర్వహిస్తూ పిల్లల వ్యక్తత్వ వికాసం పెంపుకు ఆంగ్ల భాష నైపుణ్యత పెంపుకు ఆంగ్ల పదాలు వాడకం పట్ల అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్యాహ్నం తల్లులు టిఫిన్ బాక్స్ లు తెచ్చి పిల్లలకు తినిపిస్తూ పిల్లలు నేర్చుకున్న విషయాలు అడిగి తెలిసికొంటూ ఎంతో ఆనందాన్ని పొందుచున్నారు. సాయంత్రం పిల్లలను ప్రత్యేకంగా తల్లులకు అప్పగిస్తూ కిసాన్ నగర్ బాలహిత కేంద్రం అభివృద్ధి పథంలో పయనిస్తోంది.